
# అద్దం జాగ్రత్త




## ఇది హిత శ్రీ కథ.



భరత్ బజార్లో నడుస్తున్నాడు.

బజార్లో నడుస్తున్నంత సేపూ అతనికి రోడ్డూ రెండుపక్కలాఉన్నదుకాణాల్లో కి చూడం అలవాటు.

ఆరోజు అలాగే చూస్తునడుస్తున్నాడు. అతనుచూసేది దుకాణాల్లోని వస్తువులుకాదు. ఆవస్తువులపట్లఅతనికేం ఆసక్తిలేదు. నిజానికి ఏ దుకా ణాల్లో ఏ వస్తులువున్నాయో కూడా అతనికిగమనం ఉండదు. భరత్ చూసేది దుకాణాల అద్దాలు షోకేసుల అద్దాలు బీరువాల అద్దాలు, నిలువటద్దాల లు ఆ అద్దాల్లో తన ప్రతి బింబాలు! కొన్ని అద్దాలు స్పష్టంగా ,కొన్న అస్పష్టం గాలతనిరూపాన్న ప్రతిఫలింపచేస్తూన్నాయి. కొన్ని అద్దాల్లో అతను పూర్తి గా,కొన్నిట్లో నడుందాకా, కొన్ని ట్లో తలవరకే చూసుకోగలుగుతున్నాడు.

అలా రకరకాల అద్దాల్లో రకరకాలుగా తను ప్రతి భింభంచూస్తుంటే భరత్ వినోదంగా చూస్తూ నడుస్తున్నాడు. అతనికి అకస్మాత్‌గా ఓ వి త్రమైన అనుభూతి కిలిగింది. ఆదుకాణాలన్నాంటిలోంచి తను నడివి వస్తు న్నట్లుగా , ఆదుకాంఆలన్నీ తనవే అయిన్నుగా అనిపించిందతనికి భరత్ నవ్వుకున్నాడు.

నాన్నవేదాంతం కొంచెం వంటబడుతున్నట్టుంది!

సంపదలో కింది మధ్యతరగతి స్థాయి మించి ఎదగకపోయినా తత్వసంపదలో సామ్రాజ్యాధినేత! ఆయన ఏంమాట్లాడుతువ్న తత్వవచనాలు వడగళ్లలాదొర్లి పడుతుంటాయి. భరత్ గుర్తుచేసుకుంటున్నాడు.

అంతా బ్రహ్మాండమే నాన్న చతురుడు కూడా ,ఎవరినయినా విశదంగాచెప్పమంటే" ఏముందా అంతాఅద్దంమయం" అంటాడు. అదెలాగంటే " అద్దంలో అందరం కనిపిస్తామా , మరి అద్దం మనందరిలో ఉంది, నాకళ్ళలో చూడండి ,ఎవరుచూస్తే వారు కనిపిస్తున్నారా, లేదా?" అంటాడు నవ్వుతూ

భరత్‌కి ప్రయత్నంగా ఎదురుగా ఉన్న దుకాణంలోని అద్దంలోకి చూస్తే చిరు నవ్వు నవ్వుకొన్నాడు

అంతటాతనుకనిపిస్తున్నాడు.

అతనికేదో తమాషాగా ఉంది. ఆనందంగా ఉంది. తెలియని ఆప్యాయత ఏదో అలు ముకొంటున్నట్టుగా ఉంది.

భరత ఉన్నట్టుండి ఉలిక్కిపడ్డాడు.

ఏదురుగా కేకలతో, చిందులో అల్లరిగా నడుచుకొస్తున్న ఓగుంపు కనిపించింది. భరత్ పరకాయిచిచూశాడు. గుంపులో విద్యార్థులూ ఇంకా ఎవరెవరో ఇతరులు కనిపించారు. తన క్లాస్ మేట్స్కొందర్ని పోల్చు కొన్నాడు . తనకి ఫస్ట పీరియడ్ కాకపోవటంవల్లకొంచెం ఆలస్యంగా కాలేజీకి బయల్దే రాడు. ఏంజరిగిందో.


కిందటి సంవత్సరందాకా భరత్ కి రాజకీయలు లేవు.కాని బి.ఏ.థర్డ్ ఇయర కి వచ్చేసరికి అతను అనేక ప్రభావాలవల్ల రాజకీయాలుడిగుండంలో ఇ రుక్కున్నాడు పూర్వపు వివేకం ఆలోచనల స్థానాల్లో ఆవేశం అసహనం చోటు చేసుకున్నాయి . విషయం తెలియకుండానే అతనికీ ఎదురుగా వచ్చే గుంపులోని ఆవేశంకొంత సోకింది.

గుంపు అతని దగ్గరికి రాగావే అతన్ని చూసిన క్లాస మేట్స్ అతనికి విష యం చేప్పేశారు. వాళ్ళ వర్గంలోని ఎవరిమీదో ప్రత్యర్ధి వర్గంవాళ్ళుకొందరు ఆ పొద్దునే దాడి జరిపారు. దానికివిరసనగా ఉరేగింపు జరుపు తున్నారు ట .భరత కూడా గుంపులో కలి పిపోయాడు.

ఊరేగింపు కొంత సేపు ప్రశాంతం గావే సాగింది. కాని ఏంజరిగిందో ఏమో అ కస్మాత్తుగా సోడాబుడ్లు, రాళ్ళురంగప్రవేశం చేశాయి. గందర గోళం గలభా ,అరుపులు, ఉద్రేకాలు రాజ్యమేలసాగాయి. దుకాణాల మీద రాళ్లు పడు తున్నాయి. కొంతమంది చప్ప చప్పన షట్టర్లు వేసే స్తున్నారు. ఈలోగావే షో కేసుల అద్దాలు,బీరువాల అద్దాలు,నిలువుట ద్దాలు,రాళ్ళుతగిలితువాతునా కలైపోతున్నాయి.

భరత్ ఎవరికీ తీసిపోలేదు . ఆవేశంలో ఊగిపోతున్నాడు. చేతిలోరాళ్ళు రివ్వుమంటు న్నాయి. ఇంతకీ ముందులా అతను అద్దాల్లో కిచూడటం లేదు. అద్దాల వైపు చూస్తూ

## జ్యోతిష పరితాలు — 7




కోర్టు కచేరీ వ్యవహారాలలో
మీ మాటకు విలువ పెరుగు
తుంది.



## డింపుల్ సన్నీల ప్రేమ



సన్నీ, డింపుల్‌ల రోమాన్సుల కొత్తదేమీకాదు. ఈ ఇద్దరూ వీరి రొమాన్సును గూర్చి ఖండిస్తూ వస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా వీరి రొమాన్స్ నడుస్తూనే ఉంది.

ఈ మధ్యే నటరాజ్ స్టూడియోలో 'ఘాయల్' చిత్ర షూటింగ్ జరిగింది. సని గూడా ఆ రోజు షూటింగ్‌లో పాల్గొన్నాడు. సనీ వెంట ఓ విలేఖరి కూడా ఉన్నాడు.

విలేఖరి సనీని ఇంటర్వ్యూ చేస్తున్న సమయంలోనే డింపుల్ అక్కడికి వచ్చింది. సనీ వెంటనే విలేకరిని తనవెంట మేకప్ రూంలోకి తీసికెళ్ళాడు. ఆ స్థితిలో సనీ ఇంటర్వ్యూ ఇవ్వలేకపోయాడు. విలేఖరి లేచి వెళ్ళిపోయాడు.

మరి సనీ, డింపుల్‌ల రొమాన్స్ ఎలాంటిదో !

— ఎ.పి.నాధ్

రాళ్ళురువ్వుతున్నాడు.

"భరత్, ఇది మనప్రత్యర్ధులదుకాణాం. డోంట్ స్పేర" అన్నాడా మిత్రుడు దుకాణం ముందు పెద్దషోకేసు,అందులో వస్తువున్నప్రతి ఫలింపచేస్తూ పెద్ద నిలువుటద్దాలు.

భరత్ ఉద్రేకంలో రాయివిసిరాడు మిత్రులతోపాటు. విసిరిన క్షణమే అద్దం లోకి చూశాడు. అదేక్షణాన తమవిసిరినరాయి అద్దం లోతనఫాలభాగం ప్రతిభించే స్థలంలో బల గాగిలి అద్దంముక్కలైపోయింది.

భరత్‌కి కళ్ళు తిరిగినట్టయింది. తట్టు కోలేక పడిపోయాడు. "ఏమిటో భరత్ ఏమ యింది. ? మిత్రుడు లేవదీస్తూ అదుర్దాగా అడిగాడు. భరత్ తల తడుముకున్నాడు. "ఎవ రోరాయివిసిరారు.తలపగిలినట్టుంది."అన్నాడు భరత్ హీన స్వరంతో "లేదుభరత్ నీకేం దుకో కళ్లుతిరగాయి అంతే " అన్నాడు మిత్రుడు.

"అంతేనా?"అన్నాడు భరత కొంచెం విస్మయంతో.

"అవును. నాలుగడుగులేస్తే రిక్షాదొర కుతుంది. మీ ఇంటిదగ్గిర దిగ బెడతాను. నాబుజం పట్టుకొనినడవగలవా?" అన్నాడు మిత్రుడు పద అన్నాడు భరత.

మిత్రుడి ఆసరాతో నెమ్మదిగా అడుగు వేస్తూ భరత్ రోడ్డుకి రెండు పక్క లా చూడసాగాడు, అలవాటుగా తన ప్రతి బింబం చూసుకో వాలని అద్దా ల్లోకి చూడటానికి ప్రయత్నంచాడు. కాని అవన్నీ పగిలి ,లేదా బీటలు వారి ఉన్నాయి.ఎక్కడాతన ప్రతి బింబం కనబడటంలేదు.భరత్ విచారంతో చూ పులు మళ్లించాడు. తనెక్కడో అదృశ్య మైపోయాడా! తనలోకితనుకుదించుకుపో యాడా!తననితనే అంతంచేసుకొన్నాడా?.

త్వరలోనే రిక్షా దొరికింది. మిత్రుడు భరత్‌ని రిక్షాలో కూర్చోపెట్టడు. భరత సర్దుకొని కూర్చునేలోపలే ఎవరో అద్దంవైపు విసురుగా విసిరిన రాయి గురితప్పిభరత్

తలకి తగిలింది. "అబ్బా అంటూ అతను రి• క్షాలోపక్కకి వాలి పోయాడు.

భరత్‌కి మళ్ళి స్పృహ వచ్చేసరికి ఇంట్లో పక్కమీదపడుకొని ఉన్నాడు. పక్క వ అమ్మకూర్చుని ఉంది. అతనికిజరిగింది. కొద్ది కొద్దిగా గుర్తుకిరాసా గింది. నెమ్మదిగా తల తడుముకొన్నాడు.

"బాండేజ్ వేసారు బాబూ " అంది భరత్ అమ్మదుఃఖంతో "ఎందుకు? అన్నాడు "ఎరో బజార్లోరాయివిసిర్తే గురితప్పనీకు తగిలిందిట. మీ ఫ్రెండ్స్ ఎవరో పుణ్యాత్ముడు హాస్పిటల్‌కి తీసుకువెళ్లి మాకు కబురుచే ... ఇంతకీ లేచినవేళమంచిది. లేకపోతే ... ఉండేవో!అంతా భగవంతుడిదయ" ...మె.

...మ్మా "అన్నాడు భరత్

...బాబూ" అందామె. "ఓసారి అద్దం తెచ్చిస్తావా?." "ఒద్దుబాబు పెద్దదెబ్బకాదులే తగ్గిపోతుందిగా " అతను భయపడతాడేమో నని ఆమె సంకోచించింది. కాని భరత్ పట్టు బట్టాడు. ఆమె చేసేదిలేక, ఇంట్లో అందరూ వాడుకునే అద్దం తెచ్చి అతని చేతికిచ్చింది.

భరత అద్దంలో చూసుకొన్నాడు. తలకి బేండేజీ ఉంది. గుర్తుపట్టలేనట్టుగా ఉంది తన ప్రతిబింబం. అద్దంమెరస్తోంది. మెరస్తూ,నవ్వతూ ఏదో చేబుతున్నట్టు అతనికి అనిపిస్తోంది.నువ్వునాకుగుర్తే , నువ్వుభరత్ వే "అంటున్నట్టుం ది. "నువ్వునా లోని వాడివే "అంటున్నట్టుంది. ఆఅద్దంలో అమ్మా,నాన్న ఇంకా ఎందరెందలో చిరునవ్వులతో కనిపిస్తున్నారు. భరత్ ముఖం వికసించ సాగింది.

అమ్మా,ఇదగో అద్దం జాగ్రత్త" అన్నాడు భరత్ అద్దం ఆమెకి అందిస్తూ.

సంచలన "తమస్" రచయిత

శ్రీ భీష్మ సహానీ కథ
వచ్చే సంచికలో

అనువాదం యన్.ఉమాదేవి.



## హాస్యవల్లరి — శరత్‌బాబు

